RNI.NO.APTEL16333-TC

# పెన్ సత్తా

ప్రశ్నించడం అందరి హక్కు...

PEN SATTA Telugu Daily

అనకాపల్లి | సంపుటి: 1 | సంచిక: 301 | శుక్రవారం | 26-4-2024 | ఎడిటర్ : చింతమనేని అనీల్ కుమార్ | పేజీలు : 4 | వెల : 3.00





# వైసీపీ గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్న రాజ్ నాథ్ సింగ్ రోడ్ షో

### - ఎంపీ గా రమేష్ ని గేలిపించుకోవాలని కోరిన రాజ్నాథ్ సింగ్ - రాష్ట్ర, జిల్లా ల అభివృద్ధి కి కేంద్ర ప్రభుత్వం, తాము పూర్తి సహకారాలు - ఎంపీ సీఎం రమేష్ తో పాటు - ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించండి

అనకాపల్లి పెన్ సత్తా ఏప్రిల్ 25: ఈ అనకాపల్లి ఎన్ డి ఎ ఉమ్మడి కూటమి బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి సిఎం రమేష్ ఆధ్వర్యంలో నామినేషన్ తరువాత నిర్వహించిన ర్యాలీకి కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. నభూతో న భవిష్యత్ అన్నట్లు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు,అభిమానులు, స్థానిక ప్రజలు, కోలాటాల బృందాలు,, సాంస్కృతిక కళాకారులు వివిధ వేశాధారణలు, మోటారు వాహన దారులతో ప్రతిపక్ష నేతల గుండెల్లో దడ పుట్టించే విధంగా సుంకరమెట్ట జంక్షన్ నుంచి నాలుగు రోడ్ల జంక్షన్ వరకు రోడ్ షో, ర్యాలీ నిర్వహించారు. అనంతరం నాలుగురోడ్ల కూడలి లో నిర్వహించిన బహిరంగ సభలో రాజ్నాథ్ సింగ్ మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం జగన్ మోహన రెడ్డి కేంద్రం సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రజలకు అందించకుండా, భూ మాఫియా, మద్యం మాఫియా, క్వారీల మాఫియా, ఇసక మాఫియా, గజాయి, మాదక ద్రవ్యాల మాఫియా లతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దోచేస్తున్నారు అని ఆరోపించారు. వీటివల అంద్రప్రదేశ్ రాష్టం ఆర్థికంగా ఎంతో వెనుకబడి పోయిందని రాజ్నాథ్ అన్నారు. జాతీయ రహదారుల నిర్మాణానికి మోదీ ప్రభుత్వం ఐదేళ్లలో 58 వేల కోట్లు వెచ్చిస్తే ఒక్క ఆంధ్రా లోనే 3,600 కిలోమీటర్ల మేర జాతీయ రహదారులు నిర్మించారన్నారు. ఘాతంలో దక్షిణాదిలో అభివృద్ధి లో ఆంధ్ర ఎప్పుడు అన్నిరంగాల్లో ముందంజలో ఉండేదని, అటువంటిది వైసీపీ ప్రభుత్వ కక్ష పూరిత పరిపాలన వలన, జగన్ వైఫల్యం వలన అభివృద్ధి లో ఎన్నో ఏళ్ళు వెనుకబడి పోయిందన్నారు. జగన్ ప్రభుత్వం ఏర్పడ్డాక రాష్టానికి యువతకు కంపెనీల పరంగా కొత్తగా తెచ్చిన ఉపాది లేదు కానీ విశాఖ జిల్లా నుంచి వున్న కంపెనీలను మాత్రం పక్క రాష్టాలకు వెళ్లగొట్టారు అన్నారు. ముఖ్యంగా అనకాపల్లి జిల్లాకు ప్రాతినిధ్యం ఊహించిన పరిశ్రమల శాఖ మంత్రి అక్రమాలకు తెరతీసారే కానీ, సొంత జిల్లాకు ఒక కంపెనీ కూడా తెచ్చుకోలేకపోయారని అన్నారు. అనకాపల్లి జిల్లా అభివృద్ధి సిఎం రమేష్ తోనే సాధ్యం అని రాజ్నాధ్ అన్నారు. ఆంధ్రా పై మోదీకి ఉన్న ప్రేమతో 21 లక్షల 32 వేల ఇళ్లు మంజూరు చేస్తే జగన్ ప్రభుత్వం కేంద్రానికి, మోదీకి పేరు వస్తుందనే ఉద్దేశ్యంతో ఇళ్లను ప్రజలకు మంజూరు చేయకుండా పేదలకు అన్యాయం చేశారన్నారు. అలాగే జలజీవన్ మిషను కూడా 14 వేల 334 కోట్లు మంజూరు చేస్తే ఒక్క రూపాయికూడా ఖర్చు చేయకుండా ఆ పథకాన్ని జగన్ నిర్వీర్యం చేశారన్నారు. 2045 నాటికి భారతదేశం ప్రపంచంలో అన్నిరంగాల్లో మొదటి స్థానంలో ఉంటుందన్నారు. ఇప్పటి వరకు 12



ఏళ్ల నుంచి రాజ్య సభ సభ్యునిగా అనుభవం వున్నటువంటి సిఎం రమేష్ ని ఎంపీ గా గెలిపించుకుంటే కేంద్రం ప్రభుత్వం సహకారం తో ఈ ప్రంతాలను అభివృద్ధి చేసుకోవచ్చు అని, అలాగే కూటమి ఎమ్మెల్యే అభ్యర్థులను కూడ గెలిపించి రాష్ట్ర అభివృద్ధి చేసుకోవచ్చు అని అంటూ తెలుగు ప్రజలు వివేక వంతులు అని వారు స్వలాభం కన్నా రాష్ట్ర అభివృద్ధి కే పెద్ద పీట వేసి వీరిని గెలిపిస్తారని రాజ్నాధ్ అన్నారు. అనంతరం ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ మాట్లాడుతూ వలస వచ్చిన వ్యక్తి అని విమర్శలు చేస్తున్న వైసిపి నాయకులు, రాష్ట్రంలో పరిశ్రమల మంత్రిగా పనిచేసిన ఈ ప్రాంత(వలస)గుడివాడ అమర్నాథ్ చేసిన పారిశ్రామిక అభివృద్ధి, స్థానిక అభివృద్ధి పై బహిరంగ చర్చకు వైసీపీ నాయకులు సిద్ధమా అని సవాల్ విసిరారు. రాష్టం లో యువతకు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలగాలంటే కూటమి విజయం ఎంతో అవసరమన్నారు. తనకు ఎంపీ గా గెలిపించి అవకాశం ఇస్తే అనకాపల్లి జిల్లా ప్రాంత యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే బాధ్యత నాది అని రమేష్ హామీ ఇచ్చారు. తనతో పోటీచేసే ధర్యం ముత్యాల నాయుడి కి, జగన్ ప్రభుత్వానికి లేక తన పై అరాచకాలు అంటకడుతూ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు. ప్రస్తుత వైసిపి ప్రభుత్వ రాక్షస పాలన నుండి విముక్తి కలిగించి, రాష్ట్రాన్ని కాపాడే శక్తి, ఒక్క ఓటుకే ఉంది అని రాష్ట్ర ప్రజలు తమ ఓటుతో వైసీపీ రాక్షస పాలను ప్రాలదోలి, రాష్ట్ర ఉజ్వల భవిష్యత్తు కోసం కూటమి అభ్యర్థులకు ప్రజలందరూ తమ ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించండి అని రమేష్ విజ్ఞప్తి చేశారు. ఈ ర్యాలీ లో మాజీ మంత్రి దాడి వీరభద్రరావు, అనకాపల్లి జనసేన పార్టీ అభ్యర్థి కొణతాల రామకృష్ణ, నర్సీపట్నం టీడీపీ అభ్యర్థి చింతకాయల అయ్యన్నపాత్రుడు, మాడుగుల టీడీపీ అభ్యర్థి బండారు సత్యనారాయణ మూర్తి, పాయకరావుపేట టీడీపీ అభ్యర్థి వంగలపూడి అనిత, ఎలమంచిలి జనసేన అభ్యర్థి సుందరపు విజయకుమార్, పెందుర్తి జనసేన అభ్యర్థి పంచకర్ల రమేష్ బాబు,



చోడవరం టీడీపీ అభ్యర్థి కేఎస్ఎన్ రాజు, మాజీ ఎమ్మెల్సీ మాధవ్, నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, రాష్ట్ర నాయకులు పీలా శ్రీనివాసరావు, సీఎం రమేష్ తనయుడు రిత్విక్, జిల్లా బీజేపీ అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, జిల్లా టీడీపీ అధ్యక్షుడు బత్తుల తాతయ్యబాబు, టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి బుద్ద నాగ జగదీశ్వరరావు పాల్గొన్నారు. అలాగే రాజ్నాధ్ సింగ్ చేసిన ప్రసంగాన్ని మాజీ ఎమ్మెల్సీ మాధవ్ తెలుగులో అనువదించారు. ఈ ర్యాలీ లో భారీ సంఖ్య లో అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో గల టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు పాల్గొన్నారు.











## అభివృద్ధి అంటేనే సియం రమేష్ - సినీ నటుడు పృద్వి



అనకాపల్లి పెన్ సత్తా ఏప్రియల్ 25: ఉత్తరాంధ్ర జిల్లాలు, అనకాపల్లి జిల్లా అభివృద్ధి కావాలి అంటే సీఎం రమేష్ ను అనకాపల్లి ఎంపీగా గెలిపిస్తే నే సాధ్యం అని సినీ నటుడు పృద్వి అన్నారు. బైపాస్ రోడ్ లోని బిజెపి, జనసేన, టిడిపి ఉమ్మడి పార్లమెంటు అభ్యర్థి బిజెపి నాయకుడు సీఎం రమేష్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పృద్వి మాట్లాడారు. ఈ ప్రాంతంలో వున్న యువతకు ఉపాది కల్పించాలి అంటే పరిశ్రమలు రావడం ముఖ్యం అని పరిశ్రమలు వస్తే యువతకు ఉద్యోగ అవకాశాలతో పాటు ఈ ప్రాంతం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందని పృద్వి అన్నారు. అది జరగాలి అంటే వ్యాపారవేత్తగా, బిజెపి రాజ్యసభ సభ్యునిగా అగ్ర నేతల తోనే కాకుండా, అన్ని వర్గాలతో మంచి పరిచయాలు కలిగిన సీఎం రమేష్ గెలవాల్సిన అవసరం ఉందన్నారు. సిఎం రమేష్ తో పాటు ఎన్ డి ఎ కూటమి అభ్యర్థులను గెలిపించు కోవాలన్నారు. వైసీపీ ప్రభుత్వంలో అనకాపల్లి జిల్లాకి పరిశ్రమల శాఖ మంత్రిగా ఒక కోడిగుడ్డు మంత్రి ఉండేవాడని ఆ మంత్రి దోచుకోవడం దాచుకోవడం తప్ప ఈ ఉత్తరాంధ్ర జిల్లాలకు మచ్చుకు చేసిన అభివృద్ధి శూన్యం అన్నారు. అసలు రాష్ట్ర వ్యాప్తంగా చూస్తే ముఖ్యమంత్రి జగన్ మోహన రెడ్డి చేసి అభివృద్ధి సున్నా అని, ఆయన వల్ల ఈ రాష్ట్రం అధోగతి పాలయ్యిందన్నారు. మెడలు వంచి ప్రత్యేక హెూదా తెస్తానని ప్రగల్బాలు పలికిన ముఖ్యమంత్రి వాళ్లతో కాలభేరానికి పరిమితమయ్యారని విమర్శించారు. వైసిపి ని ప్రజలు మడత పెట్టే రోజులు దగ్గరపడ్డాయి అన్నారు. ఓడిపోయేందుకు సిద్ధపడే బస్సు యాత్రలు చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన రెడ్డి పర్యటిస్తున్న బస్సులను ఎన్నికల కమిషన్ తనిఖీ చేయాలన్నారు. విపక్షాలకే తనిఖీలు పరిమితం కాకూడదన్నారు. అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలన్నారు. మెగాస్టార్ చిరంజీవిని విమర్శించే అర్హత జగన్ కి, వారి భజన బృందానికి లేదన్నారు. ఇసుక దోపిడీ భూధందాలకు చమర గీతం పాడాల్సిన అవసరం ఉందన్నారు. సీఎం రమేష్ స్థాని కేతరుడని అనే ముందు విశాఖలో తన తల్లిని పోటీ చేయించి నప్పుడు ఆ స్థానికేతర నినాదం గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. ఇప్పటివరకు స్థానికంగా గెలిచిన నాయకులు అనకాపల్లికి చేసిన అభివృద్ధి శూన్యం అని, ఎంపీ గా సీఎం రమేష్ అత్యధిక మెజారిటీతో గెలిచిన తర్వాత స్థానికేతరుడు చేసే అభివృద్ధి ఏమిటో చేసి చూపించే నిబద్ధత, పట్టుదల కల మనిషి రమేష్ అన్నారు. రమేష్ నామినేషన్ తర్వాత అయన ఆధ్వర్యంలో రాజ్నాథ్ సింగ్ అనకాపల్లి పర్యటన సందర్భంగా నిర్వహించిన ర్యాలీని చూసి వైసిపి ప్రభుత్వం వెన్నెముకలో చలి పుట్టిందని, దానికి నిదర్శనం అనకాపల్లి వైసీపీ ఎంపీ అభ్యర్థిని మార్చే ఆలోచనలో పార్టీ ఉంది అనే మాటలు వినిపిస్తున్నాయన్నారు. అలాగే బిజెపి నాయకులు పరుచూరి భాస్కర రావు మాట్లాడుతూ మే 4 న అనకాపల్లికి నరేంద్ర మోడీ విచ్చేస్తున్నారని. అందుకు తగ్గ ఏర్పాట్లలో ఉన్నామని చెప్పారు. ద్వారపురెడ్డి పరమేశ్వరరావు మాట్లాడుతూ రాజ్నాథ్ సింగ్ పర్యటన విజయం విజయవంతం చేసిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి నాయకులు, తెలుగుదేశం నాయకులు బుద్ధ నాగ జగదీష్ పాల్గొన్నారు.

## అట్టహాసంగా మాడుగుల అసెంబ్లీ అభ్యర్థి ఈర్లె అనురాధ నామినేషన్



### - కార్యక్రమం లో పాల్గొన్న ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాల నాయుడు

మాడుగుల పెన్ సత్తా ఏప్రిల్ 25: తారువ గ్రామం లోని మర్లమాంబ, మోదకొండమ్మ అమ్మవార్ల ఆశీస్సులతో చరిత్రను తిరగరాసే దిశగా, గెలుపే లక్ష్యంగా నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి అనురాధ నామినేషన్ ను గురువారం దాఖలు చేశారు. గడిచిన 50 ఏళ్లలో మాడుగులలో మహిళలకు ప్రాధాన్యత ఇవ్వకపోవడంతో ఈ సారి శాసన సభ్యురాలిగా పోటీ చేసే అవకాశం దొరకడంతో అనురాధ గెలుపు ఖాయమని పార్టీ కేడర్ ఉత్సాహంతో ఆశాభావం వ్యక్తంచేశారు. అనురాధ దేవరాపల్లి మండలం స్వగ్రామం తారువ నుండి, మాడుగుల వరకు వేలాది జననీరజనాల మధ్య భారీ ర్యాలీ నిర్వహించారు. ఘాట్ రోడ్డు నుండి జన ప్రభంజనం ఉవ్వెత్తున ఎగిసిపడింది. ఇదే మా బలం, జన బలం అంటూ జన ప్రభంజనంతో అనురాధ నూతన ఉత్సాహంగా ముందుకు సాగారు. అభిమాన నాయకురాలి వెంట మేము సైతం సిద్దం అంటూ అభిమానులు మండు టెండను



లెక్కచేయకుండా జయనాధాలు వినిపించారు. అనంతరం వైఎస్సార్సీపీ మాడుగుల ఎమ్మెల్యే అభ్యర్థి అనురాధ స్థానిక ఎన్నికల కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు అందజేశారు. డమ్మీ అభ్యర్థిగా అనురాధ తల్లి బూడి రమణమ్మ నామినేషన్ వేశారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా వైసీపీ (పార్లమెంటు అభ్యర్థి) డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు, నియోజకవర్గాల వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ర్యాలీని జయప్రదం చేశారు.



# కూటమి సమన్వయ కమిటీల సమావేశం





అనకాపల్లి పెన్ సత్తా ఏప్రియల్ 25: మండలం లోని తుమ్మపాలలో జరిగిన టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల గ్రామా సమన్వయ కమిటీల సమావేశంలో మాజీ మంత్రి, ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్ధి కొణతాల రామకృష్ణ, మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ, సీఎం రీత్విక్ లు ముఖ్య అతిదులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో వీరు పార్టీ శ్రేణులకు ఓటరు వెరిఫికేషన్ చేపట్టాలని కోరారు. గాజు గ్లాసు, కమలం పువ్వు గుర్తులను ప్రజల లోకి, ముఖ్యం గా వృద్దులకు అర్ధం అయ్యేలా విస్తృతంగా తీసుకువెళ్లాలి అని అన్నారు. ఉమ్మడి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి నాయడు, కార్యకర్త, అభిమాని పనిచేయాలని వీరు పిలుపునిచ్చారు.

# నన్ను కలుపుకొని పోవడంలేదు

## - వైసిపి సీనియర్ నేత కంచర్ల అచ్యుత రావు



విశాఖ పెన్ సత్తా ఏప్రియల్ 25: అందరినీ కలుపుకుంటేనే తూర్పు నియోజక వర్గంలో వైసిపి గెలుపు సాధ్య మవుతుంది అని వైసీపీ సీనియర్ నాయకుడు, ప్రముఖ నిర్మాత, ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత కంచర్ల అచ్యుతరావు అన్నారు. తూర్పు నియోజకవర్గం లో రానున్న ఎన్నికల్లో వైసీపీ ని మరింత బలోపేతం చేసే దిశగా తాము చేపట్టబోయే కార్యక్రమాలు వెల్లడించారు. ఈ మేరకు ఆరిలోవ లో గల ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశం లో కొన్ని భవిష్యత్ ప్రణాళికలు తెలియజేశారు. పార్టీ అధిష్ఠానవర్గం తన బాధ అర్ధం చేసుకోవాలి అని ఆయన కోరారు. వైసిపి కార్యక్రమాలకు తనను ఎందుకు పిలవడం లేదు అంటే, కంచర్ల వస్తె జై కంచర్ల అని వెనుక వచ్చే వ్యక్తులు నినాదాలు చేస్తున్నారు అందువల్ల ఎమ్మెల్యే అభ్యర్థి పేరు వినిపించడం లేదని వైసిపి వర్గాలు చెబుతున్నాయి అన్నారు. అంతిమంగా తాను మీకే కదా జై కొడతాను అని స్పష్టం చేశారు. పార్టీ ని ముందుకు తీసుకు వెళ్ళాలి అని తాను కృషి చేస్తుంటే, పార్టీలో కొందరు తాను వెనుకడుగు వేసేలా చేస్తున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. తాను వస్తె తన వల్ల పార్టీకి నష్టం ఏమయినా కలుగుతుందా అని ఆయన ప్రశ్నించారు. పార్టీ పటిస్తానికి కృషి చేస్తా అంటే వొప్పుకోవడం లేదన్నారు. తూర్పు నియోజక వర్గం సీటు గెలిచి సీ ఏం జగన్ కు కానుక ఇవ్వాలని వుంది అని కానీ ఏం వీ వీ, కార్పొరేటర్లు సహకరించడం లేదు అన్నారు. కలిసి కట్టుగా పనిచేస్తేనే తూర్పులో వైసిపి జెండా ఎగురుతుంది అన్నారు. వైసిపి లో చేరిన మొదటి రోజే ముఖ్యమంత్రి జగన్ కు కూడా తాను ఇదే చెప్పానన్నారు. పార్టీ లో కొందరి వైఖరి వల్ల వైసిపి విశాఖ ఏం పి అభ్యర్థి ఝాన్సి గెలుపు మీద కూడా ప్రభావం పడుతుంది అన్నారు. ఝాన్సి నాన్ లోకల్ అని కొందరు దుష్ప్రచారం చేస్తున్నారు అని, ఆమె విశాఖలో స్థానిక అభ్యర్థి అని స్పష్టంచేశారు. ఉత్తరాంధ్ర వలస ప్రజలు అంతా జాన్సికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. జగన్ అమలు చేసిన పథకాలు బాగుండడం వల్లనే తాను వైసిపి లో చేరాను అని తెలిపారు. మీడియా సమావేశంలో స్థానిక వైసిపి నేతలు చిన్నా, పార్వల్లి రామా రావు, శ్రీనివాస్, వాసు, రెహమాన్, సుధీర్ కే.శ్రీను, చెవ్వేటి రమణమ్మ, రమణ, ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్ ఇంఛార్జి డి.సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# మరిడి మాంబ అమ్మవారిని దర్శించుకున్న కూటమి నాయకులు



పరవాడ పెన్ సత్తా ఏప్రియల్ 25: మండలం లోని రావాడ పంచాయతీ జల్లెలపాలెం గ్రామం లో వెలసిన మరిడి మాంబ అమ్మవారి పండగ మహోత్సవం సందర్భముగా భక్తులు వేల సంఖ్య లో అమ్మవారిని దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా గురువారం పయిల జగన్నాథ రావు మాజీ జడ్పీటీసీ, పంచకర్ల ప్రసాద్ మాజీ ఎంపీపీ, మాసవరపు అప్పల నాయుడు మాజీ ఎంపీపీ, కన్నూరు వెంకట రమణ (మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్), మోటూరు సన్యాసినాయుడు (సర్పంచ్ )వియ్యపు చిన్నా మండల(తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు), బుగిడి గోవింద్ (ఉమ్మడి జిల్లా జనసేన కార్యదర్శి) అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్ద ప్రసాదాలు స్వీకరించారు. పండుగ మహోత్సవం లో పలు సంస్కృతి కార్యక్రమాలు, ప్రసాదం పంపిణి కార్యక్రమం, కోలాటం, తప్పుడు గుళ్ళు ఏర్పాటు చేయటం జరిగినది. ఈ కార్యక్రమం లో నకీ రెడ్డి చిన్నా రావు, బియ్యపు అప్పల నాయుడు, మేడిశెట్టి మాణిక్యం (ఉత్సవ కమిటీ చైర్మన్), మేడిశెట్టి సోమి నాయుడు, మేడి శెట్టి గురువు నాయుడు, పితాని రాము నాయుడు, మేడి శెట్టి శంకర్, పోలవరపు శ్రీను, పోలవరపు నాగరాజు, పోలవరపు సంతోష్, మేడిశెట్టిధాలి నాయుడు, కడవల రాము, కడవల వెంకటేశు, కాకర రాజు, కాకర ప్రకాష్, సమ్మంగి వెంకట అప్పారావు, జల్లెలపాలెం అమ్మవారి ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువత, మహిళలు అందరూ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 82 వార్డు లో కార్పొరేటర్ ఆధ్వర్యంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం





అనకాపల్లి పెన్ సత్తా ఏప్రియల్ 25: జీవీఎంసీ 82 వార్డు లో కార్పొరేటర్ మందపాటి సునీత జానకి రామరాజు ఆధ్వర్యంలో గురువారం వైఎస్సార్ సిపి పార్టీ ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమం లో ఆర్టీసీ కాంప్లెక్స్ రోడ్ లో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్, పార్లమెంట్ అభ్యర్థి బూడి ముత్యాల నాయుడు కు మద్దతుగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో గెలిచేది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అని దానికి ఉదాహరణ ఉత్తరాంధ్రలో జన సముద్రమధ్య జరుగుతున్న ముఖ్యమంత్రి జగన్ మోహన రెడ్డి సిద్ధం సభలే ఆయన తెలియజేశారు. అనకాపల్లి జిల్లా అభివృద్ధి చెందాలంటే స్థానిక నాయకుడినే గెలిపించాలని ఆమె ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు దాడి బోగలింగం, కాంద్రేగుల సతీష్ కుమార్, దాడీ సూరిబాబు, మద్దాల గణేష్, పొలమర శెట్టి శ్రీను, కాంద్రేగుల జగ్గారావు, కాంద్రేగుల రామకృష్ణ, గైపురి రాజు, కడిపిశెట్టి సతీష్, గుండా రమేష్ గుప్తా, కర్రి భాస్కరరావు, సోమోదుల హేమ, పలక సత్యనారాయణ, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో నేనున్నాను అంటూ కొణతాల రామకృష్ణ



అనకాపల్లి పెన్ సత్తా ఏప్రియల్ 25: కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కొణతాల రామకృష్ణ గాంధీనగర్ లో డోర్ టూ డోర్ ప్రచారం ముగించుకుని తిరిగివస్తుండగా విజయరామరాజు పేట జంక్షన్ వద్ద ఒక వృద్ధ మహిళకి ప్రమాదం జరిగిన ఘటన చూసి వెంటనే స్పందించి ఆమెను తన సొంత వాహనంలో చికిత్స నిమిత్తం హాస్పిటల్ కి తరలించారు. ఆమెకు మెరుగైన చికిత్స అందించమని హాస్పిటల్ యాజ మాన్యానికి సమాచారం ఇచ్చారు.

# ఉపాధి హామీ కూలీలతో పీలా సమావేశం





అనకాపల్లి పెన్ సత్తా ఏప్రియల్ 25: రాష్టంలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అధికారం లోకి రాగానే జగన్ రెడ్డి తొలగించిన పింఛన్లను పునరుద్దరిస్తాం అని ఉపాధి హామీ కూలీలతో మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. గురువారం ఆయన మండలం లోని రేబాక, అక్కిరెడ్డి పాలెం, గోపాలపురం గ్రామాల ఉపాధి హామీ కూలీలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా పీలా మాట్లాడుతూ రాష్ట్రంలో సైకో పాలను నడుస్తుందని, అన్నీ అక్రమాలే తప్ప అభివృద్ధి చేయడం చేతకాని ఈ జగన్ మోహన రెడ్డి కి ఇంకో అవకాశం ఇస్తే ఉత్తరాంధ్రాను ఏడారిగా చేసేస్తాడు అని అన్నారు. జగన్ రెడ్డి ఇప్పటికే ఉత్తరాంధ్రలో అనేక భూ అక్రమాలు చేశారని, మరోసారి ముఖ్యమంత్రి అయితే పూర్తిగా ఆక్రమించుకోవడానికి అన్ని ఏర్పాట్లు చేసుకుని ఉన్నారన్నారు. ఈ పరిస్థితి నుంచి ఉత్తరాంధ్రను కాపాడుకోవడానికి, రాష్ట్రాన్ని కాపాడుకోవడానికి తెలుగుదేశం, జనసేన, బిజెపి (ఎన్ డి ఏ) కూటమి అభ్యర్థు లైన కొణతాల రామకృష్ణకు గాజు గ్లాసు, సీఎం రమేష్ కు కమలం పువ్వు గుర్తు లపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలి అని విజ్ఞప్తి చేశారు. అనకాపల్లి ఎమ్మెల్యే గా కొణతాల రామకృష్ణ ని, అనకాపల్లి ఎంపీగా సీఎం రమేష్ నీ గెలిపిస్తే అన్నీ రంగాలలో అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తాం అని గోవింద్ కూలీలకు తెలియజేసారు. చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అధికారం లోకి రాగానే మీ పిల్లల భవిష్యత్తు కోసం ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ విడుదుల చేస్తాం అని అన్నారు. సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్ లు ఉచితంగా అందిస్తామని, వృద్ధాప్య పించను 4,000 పెంచి ఇంటికే అందించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా రాష్ట్రములో రైతులకు ఎటువంటి సంక్షేమ సహకారాలు అందడం లేదని రాబోయే కూటమి ప్రభుత్వం రైతుల అభివృద్ధి కే పెద్దపీట వేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమం లో స్థానిక తెలుగుదేశం, జనసేన, బిజెపి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లాకు వచ్చిన ఎన్నికల పరిశీలకులు



అనకాపల్లి పెన్ సత్తా ఏప్రిల్ 25: ఎన్నికల పరిశీలకులు దల్జీత్ సింగ్ మంగత్, డాక్టర్ రాకేష్ కుమార్ కె, మోహన్ ఎం.దహికర్ లు గురువారం అనకాపల్లి జిల్లాకు వచ్చారు. వారిని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి, జిల్లా ఎస్పీ కె.వి.మురళీ కృష్ణ కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. జిల్లాలో సార్వత్రిక ఎన్నికల నిర్వహణ, ముందస్తు ఏర్పాట్లు సంసిద్ధత, ప్రణాళికల పై వీరు చర్చించారు. శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా జిల్లాలో తీసుకుంటున్న చర్యలు, పోలింగ్ కేంద్రాల వద్ద కల్పిస్తున్న మౌలిక సదుపాయాలు, భద్రతాపరమైన ఏర్పాట్ల పైన, జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు తీరు పై చర్చించారు. సాధారణ పరిశీలకు లైన దల్ జీత్ సింగ్ (ఫోన్ నం.7569624104) నర్సీపట్నం మాడుగుల చోడవరం నియోజకవర్గాలను. డాక్టర్ రాకేష్ కుమార్ కె. (ఫోన్ నం.7569634085) పెందుర్తి, అనకాపల్లి, ఎలమంచిలి, పాయకరావుపేట నియోజకవర్గాలలో ఎన్నికల ప్రక్రియ పరిస్థితులను పరిశీలిస్తారు. మోహన్ ఎం. దహికర్ (ఫోన్ నం.9347821621) జిల్లాలో ప్రస్తుతం నెలకొని ఉన్న శాంతిభద్రతల పరిస్థితులు, తీసుకున్న ముందస్తు చర్యలు మొదలైన విషయాలను పర్యవేక్షిస్తారు. పరిశీలకులు గురువారం నుండి జిల్లాలో అందుబాటులో వుంటారని, ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులు, వినతులు వారికి సమర్పించ వచ్చని చెప్పారు.

# రాజు విజయానికి కృషి చేస్తున్న టిడిపి రథ సారథులు





చోడవరం, పెన్ సత్తా, ఏప్రిల్ 25.... చోడవరం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కే.ఎస్ ఎన్.ఎస్ రాజు, విజయానికి రథ సారదులు విశాఖ డైయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ, తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షులు గూనూరు మల్లునాయుడు, టిడిపి నియోజకవర్గం ఇన్చార్జి బత్తుల తాతయ్యబాబు విశేషంగా కృషి చేస్తున్నారు. టిడిపి టికెట్ కోసం మల్లునాయుడు, తాతయ్యబాబు ఆశించి బంగపడినా పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు రాజుకు కుడి భుజం, ఎడమ భుజం లా పనిచేస్తుండగా, విశాఖ డైయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ గత సార్వత్రిక ఎన్నికల్లో కూడా టిడిపిలో ఉండి రాజుకు పనిచేసి, ఆ తర్వాత వైసీపీలో చేరి మళ్లీ సొంతగూటికి వచ్చేసారు. టిడిపిలో కే.ఎస్.ఎన్.ఎస్ రాజుకు వీరు ముగ్గురు వెన్నంటి ఉండి తమ శక్తి వంచన లేకుండా పనిచేస్తుండగా పార్టీలోని మిగిలిన క్యాడర్ కూడా తమ తమ స్థాయిలో కష్టపడుతున్నారు. పార్టీ కష్ట కాలంలో ఉండేటప్పుడు తెలుగు తమ్ముళ్లకు తాతయ్యబాబు, మల్లునాయుడు అండగా ఉండి కార్యక్రమాలు నిర్వహించేవారు. ఇప్పుడు గేదల సత్యనారాయణ కూడా రావడంతో పార్టీకి కొండంత అండగా ఉన్నారు. కే.ఎస్.ఎన్.ఎస్ రాజు కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కావడం, బిజెపి నాయకులు, ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ కావడంతో ఇద్దరు అభ్యర్థులకు జనసేన చోడవరం నియోజకవర్గం ఇంచార్జ్ పి.వి.ఎస్.ఎన్ రాజు తమ జనసైనికులతో ప్రచారం చేస్తూ సహకరిస్తున్నారు.

# విడాకుల వేడుక, డివోర్స్ రింగ్స్..





వైవాహిక బంధంలో ఏమిటీ నయా ట్రెండ్ ?
ప్రముఖ అమెరికన్ మోడల్, నటి ఎమిలీ రతాజ్ కోవ్స్కీ రీసెంట్‌గా తాను ధరించిన 'డివోర్స్ రింగ్స్' పిక్చర్స్‌ను ఇన్‌స్టాగ్రామ్ వేదికగా పంచుకుంది. ఆమె తన 'టోయ్–ఎట్–మోయి స్టైల్' ఎంగేజ్ మెంట్ రింగ్‌ను రెండు వేర్వేరు ఉంగరాలుగా డిజైన్ చేయించుకుంది. అంతేకాకుండా "ఉంగరాలు నా పర్సనల్ ఎవోల్యూషన్‌ను సూచిస్తాయి" అనే క్యాప్షన్ ఇవ్వడంతోపాటు "ఒక స్త్రీ, పురుషుడిని కోల్పోతున్నందుకు ఆమె తన నగలను తీసివేయాలని నేను అనుకోను" అని పేర్కొంది. వేడుకగా ఉంగరాల మార్పు: నిశ్చితార్థంలో లేదా పెళ్లిలో వధూ వరులు ఉంగరాలు మార్చుకోవడం ప్రిసద్ధ సంప్రదాయంగా వస్తోంది. పైగా ఈ రెండు వేడుకలను ప్రజలు ఎంతో సంతోషంగా జరుపుకుంటారు. కానీ విడాకులను కూడా వేడుకగా జరుపుకోవడం, డివోర్స్ రింగ్స్ ధరించడం కూడా ఇప్పుడిప్పుడే ఒక సరికొత్త ట్రెండ్‌గా విస్తరిస్తోంది. ఒకప్పుడు భార్యా భర్తలు లేదా ప్రేమికులు విడిపోవడం, బ్రేకప్ చెప్పుకోవడం అంటే బాధాకరమైన అంశంగా పరిగణించేవారు. కానీ ఇప్పుడది సంతోషకరమైన వేడుకకు నిదర్శనంగానూ మారుతోంది. ఈ క్రమంలోనే 'డివోర్స్ రింగ్స్' ధరించే సరికొత్త ట్రెండ్ పలువురిని ఆకర్షిస్తోంది.
మోడర్న్ కపుల్స్ కొత్త పోకడలు: వాస్తవానికి విడాకులు, బ్రేకప్ వంటివి బాధాకరమైనవి కాబట్టి వాటిని ప్రజలు సెలబ్రేట్ చేసుకోరు. కానీ ఇదంతా గతం. 2024లో విడాకులను కూడా ఒక వేడుకగా జరుపుకోవడం చాలా దేశాల్లో ప్రారంభం అయింది. ఎంగేజ్‌మెంట్ రింగ్స్, వెడ్డింగ్ రింగ్స్ మాదరి, డివోర్స్ రింగ్స్ కూడా జువెల్లరీ షాపుల్లో లభిస్తున్నాయి. మనసులో కాస్త బాధగా ఉన్నా విడిపోవడం ఖాయం అనుకున్నప్పుడు దానిని వేడుకగా జరుపుకోవడాన్ని మోడర్న్ కపుల్స్ అంగీకరించడమే కాకుండా పలువురు వేడుకలను ఎంజాయ్ చేస్తున్నారు. రెండేళ్ల క్రితమే ఆ కాన్సెప్ట్: ఫేమస్ మోడల్ రతాజ్ కోవ్స్కీ ఇన్‌స్టా గ్రామ్‌లో సింబాలిక్ రింగ్స్‌ను ప్రదర్శించడం చర్చకు దారితీసింది. కానీ అంతకు ముందే వెస్ట్రన్ కంట్రీస్‌లో 'డివోర్స్ రింగ్స్' అనేవి ఒకపాపులర్ కాన్సెప్ట్‌గా ఉన్నాయి. న్యూయార్క్‌లోని అనేక జువెల్లర్ షాపుల్లో గత రెండు మూడేండ్ల నుంచి కస్టమర్ల కోసం బ్రేకప్ అండ్ డివోర్స్ జువెల్లరీస్ అందుటులో ఉంటున్నాయని నిపుణులు చెప్తున్నారు. వైవాహిక బంధంలో సంతోషంగా లేనప్పుడు విడిపోవడం లేదా విడిపోకుండా సపరేట్‌గా ఉండటం కూడా వారికి సంతోషాన్ని ఇస్తుంది. అలాంటప్పుడు డివోర్స్ లేదా సపరేషన్‌ను ఒక వేడుకగా ఎందుకు జరుపుకోవద్దు? అనేది దానిని సమర్థిస్తున్న వారి ప్రశ్న.
ట్రెండ్ వెనుక అసలు కథ: కొందరు 'డివోర్స్ రింగ్స్'ధరించే ట్రెండును వ్యాపార ప్రయోజనంగా పరిగణిస్తుండవచ్చు. కానీ అది నిజం కాదంటున్నారు దీనిని సమర్థించే నిపుణులు. లోతుగా పరిశీలిస్తే ప్రజలు తమ విడాకులను గ్రహించడంలో, స్వీకరించడంలో వచ్చిన తెలివైన మార్పుగాగా పేర్కొంటున్నారు. కొందరు భాగస్వామి నుంచి వేధింపులు, ఎమోషనల్ బ్లాక్ మెయిల్, హింస వంటివి ఎదుర్కొంటూ కూడా వివాహ బంధానికి కట్టుబడి ఉండేవారు. కానీ ఇప్పుడా పరిస్థితిలో మార్పు వస్తోందని చెప్తున్నారు. బ్యాడ్ రిలేషన్ షిప్స్‌కి డివోర్స్ కేక్‌కట్ చేయడం, రింగ్స్ ధరించడం వంటివి ఈరోజుల్లో ఆశ్చర్య పడాల్సిన విషయాలేం కావని, స్వాగతించాల్సిన మార్పేనని పలువురు పేర్కొంటున్నారు. పైగా ఈ నయాట్రెండును స్వీయ ప్రేమ, నిబద్ధత, ఆత్మగౌరవానికి నిదర్శనంగా పేర్కొంటున్నారు.

# స్టైల్‌గా ఉంటుందని బెల్ట్ టైట్‌గా పెట్టుకుంటున్నారా?



ప్రస్తుతం ఏ రకమైన డ్రెస్ వేసుకున్నా బెల్ట్ పెట్టుకోవడం కూడా ఫ్యాషన్‌లో భాగమే. గతంలో కేవలం పురుషులు మాత్రమే పెట్టుకునేరు. కానీ ఇప్పుడు లేడీస్ కూడా పెట్టుకుంటున్నారు.కొన్ని డిజైన్ల డ్రెస్సులో అస్సలు బెల్టు ధరించకపోతే అస్సలు సెట్ కావు. అందుకే బెల్ట్ ఇప్పుడు తప్పనిసరై పోయింది. పైగా అమ్మాయిలు, అబ్బాయిలు అందరూ ఈరోజుల్లో జీన్స్ ధరిస్తున్నారు. కొన్ని రకాల ప్యాంటీలు, ప్యాంట్లు బెల్లు లేకపోతే ఫిట్‌గా అనిపించవు. అందుకని వాటికి అంత ఆదరణ. అయితే బెల్టును టైటుగా పెట్టుకోవడంవల్ల పలు ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని నిపుణులు చెప్తున్నారు. బెల్ట్ మీ బాడీకి అనుకూలంగా, బ్యాలెన్స్‌గా ఉండేందుకు మాత్రమే అవసరం. అలాగని ఫుల్లు టైటుగా పెట్టుకుంటే నరాలపై ఎఫెక్టు పడుతుంది. నడుము, పొత్తికడుపు భాగాల్లో నొప్పి, తిమ్మిరి వంటి ప్రాబ్లమ్స్ తలెత్తుతాయి. అంతేకాకుండా రక్త నాళాల్లో ఆటకం ఏర్పడి శరీరానికి బ్లడ్ సప్లయ్‌లో ప్రతికూల మార్పులు వస్తాయి.టైటుగా పెట్టుకోవడంవల్ల డైజేషన్ ప్రాబ్లమ్స్ రావచ్చు. దీంతో గుండెల్లో మంట, పైత్య రసాల రిఫ్లెక్స్ అధికం కావచ్చు. బెల్ట్ బిగుతుగా ఉండటం మూలంగా కూర్చొని లేచినప్పుడు, నడుస్తున్నప్పుడు కడుపులోని యాసిడ్స్‌పై గొంతులోకి నెట్టబడుతుంటాయి. దీంతో ఎసిడిటీ ప్రాబ్లమ్స్ అధికం అవుతాయి. బెల్ట్ బిగుతుగా ధరించడం కారణంగా రీ ప్రొడక్టివ్ ఆర్గాన్స్‌పై ఒత్తిడి పెరుగుతుంది. ఇది సంతోనోత్పత్తి సమస్యలకు కారణం కావచ్చు. మహిళల్లో అయితే గర్భధారణ అవకాశాలను తగ్గిస్తుంది. పురుషుల్లో స్పెర్మ్ కౌంట్ తగ్గడానికి పరోక్షంగా కారణం అవుతుంది. కొందరు బెల్టును మరీ టైటుగా ఫిక్స్ చేస్తుంటారు. దీనివల్ల వెన్నెముకపై నెగెటివ్ ఎఫెక్ట్ పడుతుంది. నడుము, వెన్నుపూస నొప్పులు వేధిస్తాయి. అంతేకాకుండా సిస్టిక్ నాడి, శరీర భాగంలోని ఇతర నాడులు ప్రభావితం అవుతాయి. ఒత్తిడి కారణంగా మంట, పాదాల నరాలు ఉబ్బడం వంటి సమస్యలు రావచ్చు. కాబట్టి అమ్మాయిలు, అబ్బాయిలు ఎవరైనా సరే బెల్టు ధరించేటప్పుడు మరీ టైటుగా ఉండకుండా చూసుకోవాలంటున్నారు నిపుణులు.

# దేశవ్యాప్తంగా గ్రామాలకు దేవుళ్ల పేర్లు ఉన్నాయా?



మనం ట్రైన్ లోనో, బస్సులోనో, విమానంలోనో ప్రయాణం చేసేటప్పుడు టికెట్ తీసుకోవాలంటే కచ్చితంగా ఆ గ్రామం పేరు చెబుతారు. అలాగే మనం సొంత వాహనంలో ఎక్కడికైనా వెళ్లాలంటే లొకేషన్ కోసం గూగుల్ మ్యాప్స్ లో గ్రామం పేరును సెర్చ్ చేస్తాం. అయితే మన భారత దేశంలో ఎక్కువగా దేవుళ్లు దేవతల పేరుమీదే ఎక్కువగా గ్రామాలు ఉన్నాయని ఓ సర్వేలో తేలింది. మన భారతదేశ వ్యాప్తంగా సుమారుగా 6 లక్షల 77 వేల గ్రామాలు ఉన్నాయని నివేదికలు వెల్లడించాయి. ఈ డేటా అధ్యయనంలోనే హిందూ దేవుళ్ళు, దేవతల పేర్లతో అనేక గ్రామాలు తేలింది. ఉత్తరాది, దక్షిణాదితో సహ దేశవ్యాప్తంగా రాముడి పేరుతో వేలాది గ్రామాలు ఉన్నాయి. అలాగే మహాభారతం, మొఘల్ పాలకుల పాత్రల పేర్లతో కూడా గ్రామాలు ఉన్నాయి. భారతదేశంలో హిందూ దేవతలకు సంబంధించిన పేర్లతో ఉన్న గ్రామాల సంఖ్య వేలల్లో ఉన్నాయి. ఇండియన్ ఎక్స్‌ప్రెస్ నివేదిక ప్రకారం కేరళ తప్ప, దేశంలోని దాదాపు అన్ని రాష్ట్రాల్లో శ్రీరాముడు, కృష్ణుడి పేరుతో కనీసం ఒక గ్రామం అయినా ఉందట. ఇప్పటి వరకు భారతదేశంలో రాముడి పేరు మీద 3,626 గ్రామాలు ఉన్నాయని తేలింది. ఉత్తరప్రదేశ్‌లో అత్యధికంగా 1,026 గ్రామాలు ఉన్నాయి. కృష్ణుడి పేర్లకు సంబంధించి 3,309 గ్రామాలు ఉన్నాయి. వీటిలో మాధోపూర్, గోపాల్‌పూర్, గోవింద్‌పూర్, శ్యామ్‌నగర్ లాంటి పేర్లు ఉన్నాయి. ఒక్క గోవర్ధన్ పేరుతో 81 గ్రామాలు ఉన్నాయి. అదేవిధంగా గణేష్ పేరుతో 446 గ్రామాలు ఉన్నట్లు గుర్తించారు. సిక్కు మత స్థాపకుడు గురునానక్ సాహిబ్‌కు అంకితం చేసిన 35 గ్రామాలు ఉన్నాయి. హిందూ మతంలో మహాభారతం, రామాయణం రెండు అత్యంత గౌరవనీయమైన, ముఖ్యమైన పురాణ గ్రంథాలు. ఈ గ్రంథాలలోని పాత్రల పేర్లతో కూడా గ్రామాలకు పేర్లను పెట్టారు పూర్వీకులు. కొన్ని నివేదికల ప్రకారం దేశంలో 187 గ్రామాలకు భరత్ (రాముడి సోదరుడు) పేరు పెట్టారు. అలాగే లక్ష్మణ్ (రాముడి సోదరుడు) పేరిట 150 కంటే ఎక్కువ గ్రామాలు ఉన్నాయి. రామాయణంలోని ప్రధాన పాత్ర, రాముని భార్య 'సీత' పేరుతో 75 గ్రామాలు ఉన్నాయి. అయితే ప్రముఖ పాత్ర 'హనుమాన్' పేరు మీద 367 గ్రామాలు ఉన్నాయి. అలాగే కొన్ని గ్రామాల పేర్లు రావణుడు, రావణుడి తండ్రి అహిరావణుని పేరుతో ఉన్నాయి. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌లోని గ్రామాల పేర్లు కూడా రామ్ నగరి 'అయోధ్య' అనే పేరుతో ఉన్నాయి. మహాభారతం గురించి చెప్పాలంటే పాండవులలో భీముని పేరు మీద అత్యధిక గ్రామాలు ఉన్నాయి. వారి సంఖ్య 385. భీముడు పాండవులలో రెండవ స్థానంలో ఉన్నాడు. వారిలో అత్యంత శక్తివంతుడిగా పరిగణిస్తాడు. దీని తరువాత పాండవులలో మూడవ స్థానంలో ఉన్న అర్జునుడు వస్తాడు. అతని పేరు మీద 259 గ్రామాలు ఉన్నాయి. సత్యానికి చిహ్నంగా, పాండవుల జ్యేష్ఠ సోదరుడిగా చెప్పే యుధిష్ఠిరునికి అంకితం చేసిన రెండు గ్రామాలు మాత్రమే ఉన్నాయి. ఒరిస్సాలోని గంజాం జిల్లాలో ఉన్న భీష్మ పితామహ పేరులో ఒకే ఒక గ్రామం ఉంది. ఇకమొఘలులు భారతదేశాన్ని 300 సంవత్సరాలకు పైగా పాలించారు. మొఘల్ పాలకుల పేరుతో ఒక డజను గ్రామాలకు మూడవ మొఘల్ చక్రవర్తి అక్బర్ పేరు పెట్టారు. వారి మొత్తం సంఖ్య 234. మొఘల్ సామ్రాజ్య స్థాపకుడు, అక్బర్ తాత అయిన 'బాబర్'కు 62 గ్రామాలు ఉన్నాయి. అక్బర్ తండ్రి హుమాయూన్ పేరిట 30 గ్రామాలు ఉన్నాయి. తాజ్ మహల్, ఎర్రకోటను నిర్మించిన షాజహాన్ పేరుతో 51 గ్రామాలు, చివరి ప్రధాన మొఘల్ పాలకుడు ఔరంగజేబు పేరుతో 8 గ్రామాలు ఉన్నాయి. ఔరంగజేబు పేరుగల గ్రామాలన్నీ ఉత్తరప్రదేశ్‌లోని బిజ్నోర్ జిల్లాలో ఉన్నాయి.

# గెలిపిస్తే అభివృద్ధి ఏమిటో చూపిస్తా





## - చోడవరాన్ని పారిశ్రామిక ప్రాంతంగా చేస్తా - ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్

చోడవరం పెన్ సత్తా ఏప్రిల్ 25: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో అనకాపల్లి ఎంపీ అభ్యర్థిగా తనను గెలిపిస్తే అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తానని, చోడవరం తదితర ప్రాంతాలను పారిశ్రామిక ప్రాంతాలుగా అభివృద్ధి చేసి యువతకు ఉపాధి కల్పిస్తానని బిజెపి రాజ్యసభ సభ్యులు, ఉమ్మడి కూటమి బీజేపీ ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ అన్నారు. గురువారం చోడవరం ఉమ్మడి టిడిపి అభ్యర్థి కే.ఎస్.ఎన్.ఎస్ రాజు నామినేషన్ సందర్భంగా ప్రచార రథం పై ప్రజలకు అభివాదం చేసి రానున్న ఎన్నికల్లో కమలం గుర్తు పై ఓటు వేసి ఎంపీగా తనను, సైకిల్ గుర్తు పై ఓటు వేసి ఎమ్మెల్యే గా కె.ఎస్.ఎన్.ఎస్ రాజును గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా సీఎం రమేష్ మాట్లాడుతూ ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి బిజెపి తనను పంపించిందని, తనను గెలిపిస్తే ఈ ప్రాంతంలో ఎస్ ఈ జెడ్ ఏర్పాటు చేసి ఏ ఏ పరిశ్రమలు వస్తే బాగుంటుందో సర్వే చేయించి, ఆవి రప్పించి అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. దాని ద్వారా నిరుద్యోగ సమస్య పరిష్కారం కావడమే కాకుండా, ప్రజల జీవన సరళి కూడా మారుతుందని, పరిశ్రమలు వస్తే ఎంతో అభివృద్ధి చెందుతాయని, అంతే కాకుండా నర్సీపట్నం నుండి, సబ్బవరం వరకు హైవే చేయిస్తానని అన్నారు. ముఖ్యంగా చోడవరం చక్కర కర్మాగారం గాడిలో పడేవిధంగా తగిన నిధులు రప్పించి అభివృద్ధి చేస్తానని తెలిపారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో ఈ ప్రాంతంలో జరిగిన అభివృద్ధి శూన్యం అని, మరల అధికారం ఇస్తే అభివృద్ధి చేస్తాం అనే వైసీపి నాయకుల మోసపూరిత మాటలు వినకుండా ఇప్పటి కైనా ప్రజలు రాష్ట్ర అభివృద్ధిని, ఈ ప్రాంత అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని తమ ఓటుని కమలం గుర్తు, సైకిల్ గుర్తు పై వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి.వీ.ఎస్.ఎన్ రాజు, తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షులు గూనూరు మల్లునాయుడు, టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి బత్తుల తాతయ్యబాబు, విశాఖ డైయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈర్లే శ్రీరామమూర్తి, కందర్ప రమణమూర్తి, కనిశెట్టి మచ్చిరాజు, బొడ్డేడ గంగాధర్, మజ్జి గౌరీశంకర్, సకురు కోటేశ్వరరావు, దొడ్డి కిషోర్, గోకివాడ కోటేశ్వరరావు, దారా నూకరాజు, భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.

# అదీప్ రాజ్ తరుపున రెండవ నామినేషన్ సెట్ ని అందించిన పయిల




పెందుర్తి పెన్ సత్తా ఏప్రియల్ 25: నియోజకవర్గం వై.సి.పి అసెంబ్లీ అభ్యర్థి అన్నంరెడ్డి అదీప్ రాజ్ తరపున రెండు నామినేషన్ సెట్ లు రిటర్నింగ్ ఆఫీసర్ శేష శైలజ కి అందచేశారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి, అన్నంరెడ్డి అదీప్ రాజ్ ని 31 వ పెందుర్తి అసెంబ్లీ అభ్యర్థి గా వై.సి.పి తరపున నామినేట్ చేస్తూ జారీ చేసిన బి ఫోరమ్, ఫోరమ్ ఏ ల ను నామినేషన్ ప్రతి పాదికలను రాష్ట్ర సిఈసి సభ్యులు పయిల శ్రీనివాసరావు రిటర్నింగ్ అధికారి శేష శైలజ కు అందచేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బైల పూడి భగవాన్ జై రాం, 95 వ వార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు, 96 వ వార్డు దాడి రమణ చిట్టి, అన్నంరెడ్డి రామ లక్ష్మీ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థిగా జగతా శ్రీనివాసరావు నామినేషన్



చోడవరం పెన్ సత్తా ఏప్రిల్ 25: కాంగ్రెస్ పార్టీ మద్దతుతో చోడవరం అసెంబ్లీ అభ్యర్థిగా జగతా శ్రీనివాసరావు నామినేషన్ వేశారు. తాహసిల్దార్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఈజీ చిన్నకృష్ణకు తమ నామినేషన్ పత్రాన్ని దాఖలు చేయగా అయన వెంట సతీమణి గంగా భవాని, రమణి, చిక్కాల శ్రీను, నూకరాజు పాల్గొన్నారు.

# పెందుర్తి స్వతంత్ర అభ్యర్థిగా తాడి గోవింద్ నామినేషన్



పరవాడ పెన్ సత్తా నవంబర్ 25: పెందుర్తి నియోజకవర్గ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా మండలం లోని తాడి గ్రామానికి చెందిన బంతికోరు గోవిందరాజు గురువారం నామినేషన్ దాఖలు చేశారు. ఉదయం తన అభిమానులు, కార్యకర్తలతో తాడి నుండి ర్యాలీగా బయలుదేరి పెందుర్తి ఎమ్మార్వో ఆఫీసులో రిటర్నింగ్ ఆఫీసర్ శేష శైలజ కు నామినేషన్ అందజేశారు. అనంతరం అయన ఫార్మా కాలుష్యంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న తమ గ్రామాన్ని ఎన్ని ప్రభుత్వాలు మారినా పట్టించుకోవడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. తమ గ్రామ సమస్యను పరిష్కరించు కోవడానికి, పెందుర్తి నియోజకవర్గం లో దీర్ఘకాలికంగా పరిష్కారానికి నోచుకోని ఎన్నో సమస్యల పరిష్కారమే ధ్యేయంగా తాను ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బంతికోరు పెంటారావు, చీపురుపల్లి అప్పలనాయుడు, సిరిమల్ల మహేశ్వరరావు, బండారు జగదీష్, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

PEN SATTA
Telugu Daily

పెన్ సత్తా

తెలుగు దిన పత్రిక

Anakapalli
26-4-2024

# ధోనీని అంత కోపంగా ఎప్పుడు చూడలేదు

సాధారణంగా ఎంతో కూల్ గా కనిపించే క్రికెటర్లు ఏదో ఒక సమయంలో అగ్రేసివ్ గా కనిపించడం చూస్తూ ఉంటాం. అయితే తన జట్టును గెలిపించాలి అనే ఉద్దేశంతో కొన్ని కొన్ని సార్లు ఏకంగా తమ బాగోద్వేగాలను కంట్రోల్ చేసుకోవడంలో విఫలమౌతూ ఉంటారు.

ఈ క్రమంలోనే కోపంతో ఊగిపోవడం జరుగుతూ ఉంటుంది అన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ప్రత్యర్థి ఆటగాళ్లతో వాగ్వాదానికి దిగడం కూడా చేస్తూ ఉంటారు ఎంతమంది ప్లేయర్లు. ఇలా ఇప్పటివరకు ప్రొఫెషనల్ క్రికెట్లో ఎంతోమంది ప్లేయర్లు ఏకంగా ప్రత్యర్థి ఆటగాళ్లతో వివాదానికి దిగిన సందర్భాలు చాలానే ఉన్నాయి. కానీ ఇక మిస్టర్ కూల్ అనే పదానికి మాత్రం అటు టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోని కేరాఫ్ అడ్రస్ గా ఉంటాడు అన్న విషయం తెలిసిందే. ఇక ఎలాంటి క్లిష్ట పరిస్థితుల్లో అయినా సరే ఎంతో కూల్ గా ఉంటాడు. తన చిరునవ్వుతోనే ప్రత్యర్థులను భయపెడుతూ ఉంటాడు మహేంద్ర సింగ్ ధోని. తన వ్యూహాలతో ఎలాంటి పరిస్థితుల్లోనైనా మ్యాచ్ ను తన వైపుకు తిప్పుకోగల సమర్థుడు ధోని అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఎప్పుడు ఎంతో కూల్ గా కనిపించే ధోని కొన్ని కొన్ని సార్లు మాత్రం కోపంతో



ఊగిపోతూ ఉంటాడు. అయితే ఇదే విషయం గురించి ఇక ధోని సహచరుడు సురేష్ రైనా ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 2014లో పంజాబ్ చేతిలో క్వాలిఫై%తీ% 2 లో ఓడినా తర్వాత ధోని చాలా కోపంగా కనిపించాడు అంటూ రైన చెప్పుకొచ్చాడు. మిస్టర్ కూల్ ని అలా ఎప్పుడూ చూడలేదు అంటూ గుర్తు చేసుకున్నాడు. 31 బంతుల్లో 42 పరుగులతో ధోని క్రీజులో ఉన్న జట్టును గెలిపించుకోకపోవడంతో డ్రెస్సింగ్ రూమ్ లోకి వచ్చి ప్యాడ్లు బ్యాట్ ని విసిరి కొట్టాడు అంటూ రైన గుర్తు చేసుకున్నాడు. కాగా ఈ మ్యాచ్లో 27 పంతులు 81 అడుగులు చేశాడు సురేష్ రైన.

# కేంద్రం తీరుపై తమిళ రైతుల ఆగ్రహం

న్యూఢిల్లీ : పంటల ధరలు, నదుల అనుసంధానంపై కేంద్రంలోని మోడీ సర్కారుకు వ్యతిరేకంగా తమిళనాడుకు రైతులు దేశరాజధాని న్యూఢిల్లీలో ఆందోళనకు దిగారు. సుమారు 200 మంది రైతులు జంతర్ మంతర్ వద్ద నిరసన తెలిపారు. ఆందోళనకారులు.. ఆత్మహత్యలకు పాల్పడిన రైతుల పుర్రెలు, ఎముకలను తీసుకెళ్లి నిరసనలో ప్రదర్శించారు. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని మోడీ సర్కారు హామీ ఇచ్చినా.. పంటలకు మాత్రం ధరలు పెంచటం లేదని రైతులు ఆరోపించారు. 2019 ఎన్నికల సమయంలో పంటల లాభాలను రెట్టింపు చేస్తామనీ నదులను అనుసంధానం చేస్తామని ప్రధాని ప్రకటించారని నేషనల్ సౌత్ ఇండియన్ రివర్ ఇంటర్‌లింకింగ్ ఫార్మర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అయ్యకన్ను ఒక ఆంగ్ల వార్త సంస్థతో మాట్లాడుతూ చెప్పారు. ప్రభుత్వం తమ డిమాండ్లను వినకుంటే వారణాసి వెళ్లి మోడీపై లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేస్తామని ఆందోళనకారులు తెలిపారు. తమ డిమాండ్ల కోసం తాము ఇంతకు ముందు కూడా నిరసన తెలిపామని గుర్తు చేశారు. ”మేము ప్రధానికి వ్యతిరేకం కాదు. ఏ రాజకీయ పార్టీతోనూ సంబంధం కలిగి లేము. మాకు ప్రధాని సహాయం కావాలి” అని అయ్యకన్ను అన్నారు. ముందుగా తమను నిరసనకు



అనుమతించలేదనీ, తర్వాత కోర్టు నుంచి అనుమతి పొందామని రైతులు ఆరోపించారు. ”మనం ప్రజాస్వామ్య దేశంలో జీవిస్తున్నాం. నిరసన తెలిపే హక్కు మాకు ఉన్నది. కానీ పోలీసులు మమ్మల్ని అడ్డుకున్నారు” అని రైతు నాయకుడు అన్నారు. తమిళనాడుకు చెందిన రైతులు గతంలోనూ జంతర్ మంతర్ వద్ద ఇదే తరహాలో నిరసనలు చేపట్టారు. పుర్రెలు, ఎముకలతో రైతులు చేపట్టిన ఆందోళన ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

# పాక్ ప్లేయర్ పై ప్రశంస..

జోక్ ఆఫ్ ది ఇయర్ అంటున్న నేటిజన్స్?

పాకిస్తాన్ ఆటగాళ్లు ఏం చేసినా అది సోషల్ మీడియాలో ఎప్పుడు సెన్సేషన్ గా మారిపోతూ ఉంటుంది అన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే పాకిస్తాన్ ప్లేయర్లు చేసిన పని ఏదైనా ఎప్పుడు ట్రోల్స్ కి గురవుతూ ఉంటుంది.ఏకంగా తమ గురించి తాము గొప్పలు చెప్పుకోవడంలో ఆ దేశ ఆటగాళ్లు ఎప్పుడూ ముందుంటారు. అదే సమయంలో భారత క్రికెటర్లపై విమర్శలు గుప్పించడంలో కూడా ముందుంటారు అని చెప్పాలి. భారత క్రికెటర్లకంటే తాము గొప్పవాళ్ళు అని ఎప్పుడు సెల్ఫ్ డబ్బా కొట్టుకుంటూ ఉంటారు. ఇంకోవైపు ఇక తమ ఆట తీరుతో కూడా ఎప్పుడు వార్తల్లో హాట్ టాపిక్ గా మారిపోతూ ఉంటారు పాకిస్తాన్ క్రికెటర్లు. తప్పకుండా గెలుస్తుంది అనుకున్న మ్యాచ్లో చిన్న చిన్న తప్పిదాలు చేసి ఓడిపోవడం.. తప్పకుండా ఓడిపోతుంది అనుకున్న మ్యాచ్ లో అద్భుతమైన ఆట తీరుతో గెలవడం. కేవలం పాకిస్తాన్క్రికెట్ జట్టుకు మాత్రమే సాధ్యమవుతుంది సాధరణంగా సొంత డబ్బా కొట్టుకోవడం అంటూ ఉంటారు కదా. ఇక ఇలాంటి విషయంలో ఎప్పుడు పాక్ ప్లేయర్లు ముందుంటారు. ఇక ఇటీవల ఇలాంటి సొంత డబ్బాతో సోషల్ మీడియాలో ట్రోల్స్ ఎదుర్కొంటున్నారు పాకిస్తాన్ ప్లేయర్లు. పాకిస్తాన్ వికెట్ కీపర్ మహమ్మద్ రిజ్వాన్ పై ఆ దేశ ఫాస్ట్ బౌలర్ షాహీన్ అఫ్రీది



ప్రశంసలు కురిపించాడు. ఇలా ప్రశంసలు కురిపించడంలో తప్పేమీ లేదు. కానీ ఏకంగా మహమ్మద్ రిజ్వాన్ ను క్రికెట్ లెజెండ్ బ్రాడ్ మాన్ తో పోల్చాడు షాహిన్ అఫ్రీది. దీనిపై సోషల్ మీడియాలో నెటిజన్స్ అఫ్రిదిని ఏకీపారేస్తున్నారు. జోక్ ఆఫ్ ది ఇయర్ అంటూ కొంతమంది సోషల్ మీడియాలో కామెంట్లు చేస్తున్నారు. మహమ్మద్ రిజ్వాన్ బ్రాడ్ మాన్ కాదు బ్రెడ్ మ్యాన్ అని ఇంకొంతమంది ట్రోల్స్ చేస్తున్నారు. రిజ్వాన్ ను బ్రాడ్మన్ తో పోల్చి ఆయన గౌరవాన్ని తగ్గించొద్దు అంటూ ఇంకొంతమంది కామెంట్ చేస్తున్నారు.

# మా మ్యానిఫెస్టో చూస్తేనే మోడీకి దడ

న్యూఢిల్లీ : కాంగ్రెస్ ‘విప్లవాత్మక’ మ్యానిఫెస్టో చూసి మోడీ భయపడుతున్నారని ఆ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ విమర్శించారు. బుధవారం ఢిల్లీలో కాంగ్రెస్ నిర్వహించిన సామాజిక న్యాయ సదస్సులో గాంధీ మాట్లాడారు. ‘కాంగ్రెస్ మ్యానిఫెస్టో మీకు నచ్చిందా? ప్రధాని మోడీ భయాందోళనకు గురికావడం మీరు చూస్తున్నారు. ఇది ఒక విప్లవాత్మక మ్యానిఫెస్టో’ అని రాహుల్ అన్నారు. ఎన్నికల సభల్లో అబద్ధాలు చెప్పడం ద్వారా చరిత్ర మారదని రాహుల్ స్పష్టం చేశారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కోట్లాది రూపాయలను కార్పొరేట్లు, కోటీశ్వర్లుకు బదిలీ చేసిందని, ఆ డబ్బులో కొంత మొత్తాన్ని అట్టడగున ఉన్న పేదలకు తిరిగి పంపిణీ చేయాలని కాంగ్రెస్ మ్యానిఫెస్టో చెబుతుందని రాహుల్ వివరించారు. మోడీ కేవలం 22 మందికి ఇచ్చిన 16 లక్షల కోట్లు రూపాయలను దేశంలోని 90 శాతం ప్రజలకు కాంగ్రెస్ తిరిగి ఇస్తుందని రాహుల్ చెప్పారు. దేశంలో ధనవంతుల జాబితాలో ఒబిసి వారు ఎవ్వరూ లేరని గాంధీ గుర్తు చేశారు. ‘కుల గణన నాకు రాజకీయం కాదు. నా జీవిత లక్ష్యం’ అని



రాహుల్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముందుగా కులగణన నిర్వహిస్తామని మరోసారి ఆయన హామీ ఇచ్చారు.

# హైకోర్టు తీర్పివ్వడంలేదంటూ సుప్రీంకోర్టుకు హేమంత్ సోరెన్

న్యూఢిల్లీ : తన అరెస్టును వ్యతిరేకిస్తూ దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు తీర్పివ్వడంలేదంటూ ఝార?ండ్ మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ బుధవారం సుప్రీంకోర్టును ఆశ్రయించారు. నగదు అక్రమ చలామణి కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) సోరెన్‌ను అరెస్టు చేసింది. దీనిపై హైకోర్టు ఫిబ్రవరి 28న తన తీర్పును రిజర్వు చేసిందని అప్పటి నుంచి ఎటువంటి నిర్ణయాన్ని వెలువరించలేదని జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాల ధర్మాసనానికి సోరెన్ తరఫు న్యాయవాది కపిల్ సిబల్ విన్నవించారు. అరెస్టును వ్యతిరేకిస్తూ ఫిబ్రవరి 2న తాము సుప్రీంకోర్టును ఆశ్రయించగా హైకోర్టుకు వెళ్లాలని అప్పట్లో సర్వోన్నత న్యాయస్థానం సూచించిందని వివరించారు. ఆ ప్రకారం ఫిబ్రవరి 4న ఉన్నత న్యాయస్థానానికి వెళ్లామన్నారు. చివరకు ఫిబ్రవరి 27, 28 తేదీల్లో విచారణ జరిపిన కోర్టు ఇప్పటి వరకూ ఎటువంటి నిర్ణయాన్ని ప్రకటించలేదని తెలిపారు. ఈ పరిస్థితిపై మళ్లీ హైకోర్టును ఆశ్రయించినా ఎటువంటి ఫలితం కనిపించలేదని



సిబల్ ధర్మాసనానికి తెలిపారు. ఈ క్రమంలో పిటిషన్‌దారైన హేమంత్ సోరెన్ జైల్లో ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ఇలాగే ఉంటే ఎన్నికలు కూడా అయిపోతాయని, అప్పుడు మేం ఇంకెక్కడికి వెళ్లాలి? అంటూ ఆయన వాపోయారు. దీనిపై స్పందించిన జస్టిస్ ఖన్నా.. వివరాలన్నీ సమర్పించాలని, రేపో, ఎల్లుండో కేసు లిస్టింగ్ తేదీని పొందుతారని చెప్పారు.

# చైర్మన్‌గా నర్సింగ్ యాదవ్

రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(డబ్ల్యుఎఫ్ఐ) అథ్లెట్స్ కమిషన్ ఛైర్మన్‌గా కామన్వెల్ క్రీడల్లో స్వర్ణ పతకం సాధించిన మాజీ రెజ్లర్ నర్సింగ్ యాదవ్ ఎన్నికయ్యాడు. ఏడు స్థానాలకు ఎనిమిది అభ్యర్థులు బరిలో నిలువగా.. బుధవారం జరిగిన ఓటింగ్‌లో ఏడుగురు సభ్యులు ఎన్నికయ్యారు. సాహిల్(ఢిల్లీ), ఎఎస్ స్మిత(కేరళ), భారతీ భాఘే(యుపి), ఖుష్బూ ఎస్ పవార్(గుజరాత్), నిక్కి(హర్యానా), శ్వేతా దూబే(బెంగాల్) కమిషన్ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఏడుగురు సభ్యుల కమిటీ ఛైర్మన్‌గా నర్సింగ్ యాదవ్‌ను ఎన్నుకుంది. ప్రతి ఫెడరేషన్‌లోనూ ఓ క్రీడాకారుడు తప్పనిసరిగా ఉండాలని గవర్నింగ్ బాడీ గతంలో నిబంధన విధించడంతో నర్సింగ్ యాదవ్ ఎన్నికల బరిలో నిలిచారు. నర్సింగ్ యాదవ్ 2016 రియో ఒలింపిక్స్‌కు ముందు గాయం కారణంగా క్వాలిఫికేషన్ పోటీలకు దూరం కాగా.. డబ్ల్యుఎఫ్ఐ అతడ్ని నేరుగా ఆ ఒలింపిక్స్‌కు ఎంపిక చేసింది. దీంతో స్టార్ రెజ్లర్ సుశీల్ కుమార్ అప్పట్లో ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించగా.. ఆ



అప్పీల్‌ను తిరస్కరించడంతో రియో ఒలింపిక్స్‌లో పాల్గన్నాడు. ఆ తర్వాత డోప్‌టెస్ట్ పట్టుబడినా జాతీయ డోపింగ్ నిరోధక ఏజెన్సీ(నాడా) క్లియరెన్స్ ఇచ్చింది. అయినా అంతర్జాతీయ డోపిక్ నిరోధక మండలి(వాడా) నర్సింగ్ యాదవ్‌పై నాలుగేళ్ల నిషేధం విధించింది. 2020తో అతనిపై విధించిన నిషేధం ఎత్తివేశారు.

# టీ20 వరల్డ్‌కప్ జట్టులో హార్దిక్ నో ప్లేస్.!

ప్రస్తుతం ఐపీఎల్ సీజన్ కొనసాగుతోంది. అయితేనేం మరో నెలన్నర రోజుల్లో మొదలుకానున్న టీ20 ప్రపంచకప్‌పైనే అందరి కళ్లు. టీమిండియాకి ఏయే ప్లేయర్స్ ఎంపిక అవుతారు.? ఎవరికి ఉద్వాసన పలకనున్నారు.? అనేది ఇప్పుడు అందరి మదిలోనూ మెదులుతున్న ప్రశ్న. టీ20 వరల్డ్‌కప్ గెలుపే లక్ష్యంగా బీసీసీఐ పావులు కదుపుతోంది. ఇప్పటికే 10 మందికిపైగా ప్లేయర్ల ఎంపిక జరిగినట్టు.. మరో 10 మంది కోసం ఎంపికలు జరుగుతున్నట్టు సమాచారం. ఈ తరుణంలో ఓ ఇంటరెస్టింగ్ న్యూస్ బయటకొచ్చింది. చెత్త ఫామ్ కొనసాగిస్తున్న హార్ధిక్ పాండ్యాకు బదులు.. టీమిండియాలోకి ఓ తెలుగోడిని తీసుకోవాలని ప్లాన్ చేస్తున్నట్టు తెలుస్తోంది. అతడు మరెవరో కాదు నితీష్ రెడ్డి. ఎస్‌ఆర్‌హెచ్ టీమ్‌కు దొరికిన ఈ ఆణిముత్యం. క్వాలిటీ ఆల్‌రౌండర్‌గా ఎదుగుతున్నాడు. ప్రస్తుతం అద్భుత ఫాంలో ఉన్న నితీష్ రెడ్డిపై టీమిండియా సెలెక్టర్లు కన్ను పడ్డట్టు సమాచారం. హార్ధిక్ పాండ్యాకు రీప్లేస్‌మెంట్‌గా నితీష్ రెడ్డిని తీసుకోవాలని భావిస్తున్నారట. ప్రస్తుతం ముంబై ఇండియన్స్‌కు సారధ్యం వహిస్తోన్న హార్ధిక్ పాండ్యా.. అటు



బౌలింగ్.. ఇటు బ్యాటింగ్‌తో పాటు కెప్టెన్సీలోనూ ఘోరంగా విఫలమయ్యాడు. అలాగే ఎప్పుడు గాయపడతాడో కూడా తెలియని పరిస్థితి. అందుకే శివమ్ దూబేతో పాటు టీ20 వరల్డ్ కప్ 2024 జట్టులోకి నితీష్ రెడ్డిని కూడా తీసుకోవాలని సెలెక్టర్లు ఆలోచిస్తున్నారట. అటు కెప్టెన్ రోహిత్ శర్మ కూడా ఇందుకు సుముఖంగా ఉన్నట్టు తెలుస్తోంది. సన్‌రైజర్స్ టీంలో గంటకు 140 కిలోమీటర్ల వేగంతో బౌలింగ్ చేయడంతో పాటు మిడిలార్డర్‌లో యాంకర్ రోల్ పోషిస్తున్నాడు నితీష్ రెడ్డి. దీంతో పాండ్యా ప్లేస్‌కి నితీష్ కరెక్ట్ ఆప్షన్ అని క్రికెట్ నిపుణులు అంచనా. కానీ కొందరైతే నితీష్ రెడ్డిని ముందుగా ద్వైపాక్షిక సిరీస్‌లలో ప్రయత్నించాలని సూచిస్తున్నారు.

# రూ.25 వేల కోట్ల స్కామ్ కేసులో సునేత్ర పవార్‌కు క్లీన్ చిట్

ముంబయి: లోక్‌సభ ఎన్నికల వేళ మహారాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. రూ.25 వేల కోట్ల విలువైన కోఆపరేటివ్ బ్యాంక్ కుంభకోణం కేసులో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ సతీమణి, బారామతి ఎన్డీయే అభ్యర్థి సునేత్ర పవార్‌కు భారీ ఊరట లభించింది. మహారాష్ట్ర స్టేట్ కోఆపరేటివ్ బ్యాంకులో జరిగిన స్కామ్‌కు సంబంధించిన కేసులో ముంబయి పోలీసు ఆర్థికనేరాల విభాగం దర్యాప్తు చేపట్టింది. ఈ ఏడాది జనవరిలోనే ముంబయి పోలీసులు క్లోజర్ రిపోర్ట్ దాఖలు చేశారు. అయితే అందులోని వివరాలు తాజాగా బయటికొచ్చాయి. ఇందులో సునేత్ర పవార్, ఆమె భర్త అజిత్‌కు సంబంధించిన లావాదేవీల్లో ఎలాంటి అవకతవకలు జరగలేదని తాము గుర్తించినట్లు పోలీసులు పేర్కొన్నారు. అజిత్‌కు చెందిన జరందేశ్వర్ షుగల్‌మిల్‌కు జారీ చేసిన రుణాల విషయంలో బ్యాంకుకు ఎలాంటి నష్టం జరగలేదని నివేదికలో తెలిపారు. లోక్‌సభ ఎన్నికల వేళ ఈ నివేదిక బయటికి రావడంతో మహారాష్ట్ర ప్రభుత్వం, భాజపాపైనా విపక్షాలు భగ్గుమన్నాయి. “ఈ కుంభకోణం గురించి గతంలో మోదీ మాట్లాడుతూ పవార్ కుటుంబం మొత్తం అవినీతిపరులని ఆరోపించారు. ఇప్పుడు వారు పార్టీ మారగానే పోలీసులు సునేత్ర పవార్‌కు



క్లీన్ చిట్ ఇచ్చారు. అంటే భాజపాపై వాషింగ్ పౌడర్ వ్యాఖ్యలు నిజమేనని మరోసారి రుజువైంది” అని శివసేన యూబీటీ నేత ఆనంద్ దూబే ఆరోపించారు. తాజా ఎన్నికల్లో సునేత్ర పవార్ ఎన్డీయే తరఫున బారామతి స్థానం నుంచి పోటీ చేస్తున్న సంగతి తెలిసిందే. శరద్ పవార్ కంచుకోట అయిన ఈ నియోజకవర్గానికి ప్రస్తుతం ఆయన కుమార్తె సుప్రియా సూలే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. తాజా ఎన్నికల్లోనూ ఆమె మరోసారి బరిలోకి దిగుతున్నారు. దీంతో బారామతిలో ఈ వదినా మరదళ్ల సవాల్ దేశవ్యాప్తంగా ఆసక్తికరంగా మారింది.

"PEN SATTA" Telugu Daily Printed, Published and owned by CHINTAMANENI ANILKUMAR, D.NO.1-1, RAJULA ILLA PAKKANA,VENKATAPURAM, THANAM POST, MUNAGAPAKA MANDAL, ANAKAPALLI, VISAKHAPATNAM, ANDHRAPRADESH-531021. Published at D.NO.1-1, RAJULA ILLA PAKKANA,VENKATAPURAM, THANAM POST, MUNAGAPAKA MANDAL, ANAKAPALLI, VISAKHAPATNAM, ANDHRAPRADESH-531021. and Printed at Chaitanya Vaaradhi Printers, Do.No.2-99, Bharinikam, Paravada, Anakapalli, Visakhapatnam-531 021. Editor : CHINTAMANENI ANILKUMAR, D.NO.1-1, RAJULA ILLA PAKKANA,VENKATAPURAM, THANAM POST, MUNAGAPAKA MANDAL, ANAKAPALLI, VISAKHAPATNAM, ANDHRAPRADESH-531021. Cell : 98853 15759, RNI.NO.APTEL16333 T-C, E-mail:anilchintamaneni@gmail.com